

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

శనివారం, ఏప్రిల్ 25 - 2026


## శంకర్ గౌడ్ కుటుంబానికి

# ఆర్థిక బరోసా



రూ.15 లక్షల ఆర్థిక సాయం

ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు

ఎమ్మెల్యే నిధి నుంచి రూ.5 లక్షలు

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు

ఆర్డీవో ఉమారాణి వెల్లడి

2లో

## నైపుణ్యాభివృద్ధితో ..

# యువతకు ఉపాధి...!




-కలెక్టర్ సత్యశారద

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సు

2లో



## శంకర్ గౌడ్ మృతికి ..

# రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి ..

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హనుమకొండలో కొవ్వొత్తుల ర్యాలీ




2లో

## టెక్స్‌టైల్ పార్క్‌కు ..

# కేంద్రం గ్రీన్ సిగ్నల్..

తొలి విడతగా రూ.30 కోట్లు విడుదల



లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య ప్రస్తావనపై కేంద్రం స్పందన

అభివృద్ధిలో వరంగల్ మరో ముందడుగు

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

3లో

# నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉపాధి

**కలెక్టర్ సత్య శారద**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సు**







**వరంగల్,ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నైపుణ్య అభివృద్ధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని తెలిపారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలను సులభంగా పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వివిధ శాఖల ద్వారా అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని,యువత ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదల ఉంటే విజయాన్ని సాధించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ప్రొఫెసర్ నవీన్ యువత నైపుణ్య అవకాశాలను ఇలా పెంపొందించుకోవాలనే విధానాన్ని వివరించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి గణేష్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రతినిధి మురళి మాట్లాడుతూ వేస్ట్ మెటీరియల్ నుంచి విలువైన ఉత్పత్తి మెటీరియల్ ఎలా తయారు చేయాలి అనే దానిమీద యువతకు వివరించారు.

ఈ సదస్సులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 8న జరగబోయే జాబ్ మేళాలో వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, జి.సంధ్యారాణి, ఏపీ సీఈఓ రామ్ రెడ్డి,డిబిసిడివో పుష్పలత , సంక్షేమ శాఖల అధికారులు నిరుద్యోగ ఉద్యోగ యువతీ యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి

**వరంగల్ ఏప్రిల్24(విజన్ ఆంధ్ర) :** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శంకర్ గౌడ్ ఆత్మహత్య నేపథ్యంలో... ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా ఆయన శుక్రవారం నక్కలగుట్ట జంక్షన్ నుంచి ఆదాలత్లోని అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటికే పలువురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యయత్నాలు చేసుకున్నారని వారి ఆరోగ్యానికి, ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందని అధికారంలోకి




వచ్చేందుకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి ఇప్పుడు మాత్రం ఇచ్చిన హామీ అమలును విస్మరించిందని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులు 41 రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చిన ఈ

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్**
**దాస్యం వినయ్ భాస్కర్**
**సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
**హనుమకొండలో కొవ్వొత్తుల ర్యాలీ**

ప్రభుత్వం కనీసం స్పందించలేదని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కెసిఆర్ 90% పూర్తి చేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు పిఆర్సి ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక బరోసా

**రూ.15 లక్షల ఆర్థిక సాయం**
**ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు**
**ఎమ్మెల్యే నిధి నుంచి రూ.5 లక్షలు**
**ఇందిరమ్మ ఇల్లు మంజూరు**
**చేయనున్నట్లు ఆర్డీవో**
**ఉమారాణి వెల్లడి**

**వరంగల్ ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర):** ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయంగా ముందుకొచ్చింది. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షలు, ఎమ్మెల్యే నిధి నుంచి రూ.5 లక్షలు అందజేయనున్నట్లు నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి ప్రకటించారు. అదేవిధంగా కుటుంబానికి దీర్ఘకాలిక భరోసా కల్పించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం కల్పించనున్నట్లు



వెల్లడించారు. అలాగే ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. స్థానికంగా ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తి..!


**వరంగల్ ఏప్రిల్ 24(విజన్ ఆంధ్ర):** ఆర్టీసీ సమ్మె రెండో రోజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కన్నుమూసిన కోల శంకర్ గౌడ్అంత్యక్రియలు పూర్తయ్యాయి. అడుగడుగునా పోలీసుల నిర్బంధం కొనసాగగా ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తతల నడుమ శంకర్ గౌడ్‌కు కుటుంబసభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు కన్నీటి నివాళి అర్పించారు. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు, కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం తీసుకు వచ్చేందుకు ప్రాణాలు అర్పించిన ఆయనకు వీడ్కోలు పలికేందుకు జనం భారీగా తరలివచ్చారు.

# టెక్స్‌టైల్ పార్కుకు గ్రీన్ సిగ్నల్

**తొలి విడతగా రూ.30 కోట్లు విడుదల**
**లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య ప్రస్తావనపై కేంద్రం స్పందన**
**అభివృద్ధిలో వరంగల్ మరో ముందడుగు**



**వరంగల్ ఏప్రిల్24(విజన్ ఆంధ్ర) :** వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్కు అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, ఆర్థిక సహకారం అందించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో రూల్ 377 కింద చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. పీఎం మిత్ర పథకం కింద ఈ ప్రాజెక్టును ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్ వెల్లడించారు. మెగా టెక్స్‌టైల్ పార్కును త్వరితగతిన పూర్తి చేయాలని, దీనివల్ల వేలాది మందికి ఉపాధి లభిస్తుందని ఎంపీ కడియం కావ్య సభ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వినతిపై స్పందించిన కేంద్ర మంత్రి, ఇప్పటికే రూ.30 కోట్ల తొలి విడత నిధులను విడుదల చేసినట్లు ప్రకటించారు. మిగిలిన నిధులను అర్హతల ప్రాతిపదికన తదుపరి విడతల్లో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని






స్పష్టం చేశారు.

**భారీగా ప్రోత్సాహకాలు..**

పరిశ్రమలను ఆకర్షించేందుకు సుమారు రూ.300 కోట్ల వరకు ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం తెలిపింది. పీఎల్ఐ, సమర్థ్ వంటి పథకాల ద్వారా ఇక్కడ ఏర్పాటు చేసే యూనిట్లు లబ్ధి పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఎంపీ కడియం కావ్య నిరంతర కృషితో ఈ ప్రాజెక్టుకు నిధులు రావడంపై స్థానిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులోకి వస్తే వరంగల్ ప్రాంతంలో పెట్టుబడులు పెరగడంతో పాటు ఆర్థికాభివృద్ధి వేగవంతం కానుంది.

# జనగణనలో స్వీయ గణనపై అవగాహన పెంచాలి

## తహసీల్దార్ ఎండి రియాజుద్దీన్

**వరంగల్ /గీసుకొండ ఏప్రిల్24(విజన్ ఆంధ్ర) :**జనగణన--2027లో భాగంగా స్వీయ గణన విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తహసీల్దార్ ఎండి రియాజుద్దీన్ తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన--2027 కార్యక్రమంపై మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి దశగా గృహ గణన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు ఏప్రిల్ 26 నుండి మే 9 వరకు స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి మరియు కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా



నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి,ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ వి.కృష్ణవేణి,ఎంపిఓ పాక శ్రీనివాస్, ఫీల్డ్ ట్రైనర్ రాంగోపాల్ రెడ్డి, ఏఎస్ఓ ఉదయశ్రీ,గ్రామ కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులు,పాల్గొన్నారు.

# గాయపడిన కాంగ్రెస్ కార్యకర్తకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

**వరంగల్ ఏప్రిల్24(విజన్ ఆంధ్ర):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొల్లూరి దేవేందర్ ఇటీవల గడ్డి కట్టలు కట్టే యంత్రంలో చేయి వేళ్లు చిక్కుకుని తీవ్రంగా గాయపడగా, హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులి ఆస్పత్రికి వెళ్లి దేవేందర్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి దేవేందర్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నింటి అనిల్ రావుతో పాటు ఇతర నాయకులు, వార్కర్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామసభలో విద్యుత్ సమస్యలపై కీలక నిర్ణయాలు



**సంగెం, ఏప్రిల్ 24 విజన్ ఆంధ్ర :** మండలంలోని నల్లబెల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించి గ్రామ అభివృద్ధి, విద్యుత్ సదుపాయాలపై శుక్రవారం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేరుగు హేమలత వీరేశం గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ శాఖ నుండి ఏడి బానోతు రవి, ఏఈ నమ్రత, లైన్మెన్ బాబురావు హాజరై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు మొత్తం 100 విద్యుత్ స్తంభాలను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. పాత, చిన్న కరెంటు పోల్స్‌ను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం, కిందికి వాలిన మరియు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను మార్చి కొత్త లైన్లు వేయడం, విరిగిన విద్యుత్ స్తంభాలను మరమ్మతు చేయడం వంటి పనులు చేపట్టనున్నారు.అలాగే కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పైనుంచి వెళ్లే విద్యుత్ లైన్లను తొలగించి, భద్రత దృష్ట్యా కొత్త మార్గంలో లైన్లు వేయాలని నిర్ణయించారు.

గ్రామంలోని వీధుల్లో సరికొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి మంజూరైనట్లు తెలిపారు.గ్రామ ప్రజలు ఈ నిర్ణయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సర్పంచిని అభినందించారు.ఈ విషయమై త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆమె కోరారు.

అధికారులు కూడా పనులు త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిక్షపతి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### అధికారులు,సర్పంచులు కాంగ్రెస్ నేతలు హాజరు



**పర్వతగిరి ఏప్రిల్24(విజన్ ఆంధ్ర) :** పర్వతగిరి మండలంలోని కల్లెడ,మాల్యా తండా, మూడెత్తుల తండా, ఏనుగల్లు, చింత నెక్కొండ గ్రామా లో సర్పంచ్లు తక్కలపల్లి శ్రీనివాస్,మంజుల శ్రీనివాస్, లక్పతి, తోర్రి పద్మ కుమార్ యాధవ్, గడుధుల రవి యాదవ్ అధికారులతో కలిసి ఐకేపీ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కిసాన్ సెల్ అధ్య క్షులు బొంపెల్లి దేవేందర్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ నేతలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ వెంకటస్వామి హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాకుబ్ నాయక్, రతన్ రావు,, చలపతిరావు,భిక్షపతి, జిల్లా కుమార్, ధోని సంపత్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల ముఖ్య నాయకులు,వివిధ హోధల్లో పనిచేస్తున్న అధికారులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

-డయాలసిస్ కేంద్రం, 100 పడకల ఆసుపత్రి సాధనకు కృతజ్ఞతలు

- సంక్షేమ ఫలాల దిశగా అడుగులు



**వరంగల్ /వర్ధన్నపేట ఏప్రిల్24(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల ఆనందం వెల్లివిరిసింది. పట్టణ ప్రజల దీర్ఘకాల కోరికైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు 7 పడకల డయాలసిస్ భవనానికి అనుమతులు సాధించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తూళ్ల రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నాగరాజు నిరంతర కృషి ఫలితంగానే వర్ధన్నపేటలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.





"ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా తీసుకుని, రాష్ట్ర నాయకత్వంతో సమన్వయం చేస్తూ నియోజకవర్గానికి అవసరమైన ప్రతి సంక్షేమ పథకాన్ని తీసుకురావడంలో ఎమ్మెల్యే నాగరాజు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని తూళ్ల రవి తెలిపారు. డయాలసిస్ కేంద్రం ద్వారా పేద ప్రజలకు ఊరట లభిస్తుందని, ఇది ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనమని అన్నారు.

అదేవిధంగా, రాబోయే రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సాధించి ప్రజల మన్ననలు పొందే దిశగా నాయకత్వం కృషి కొనసాగుతుందని తెలిపారు.

ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి శ్రీనివాస్, అయినవోలు ఆలయ డైరెక్టర్ భీమా నాయక్, తిరుపెల్లి కుమారస్వామి,మాజీ కౌన్సిలర్ మంచాల రామకృష్ణ, సీనియర్ నాయకులు కొండేటి సాంబయ్య విలాసార వెంకట్, నందిపాక భాస్కర్, అయిత సుధాకర్, తుమ్మల కొమరయ్య, కొండేటి సుధాకర్, తో పాటు పట్టణంలోని ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎమర్జెన్సీ వాతావరణం..



### ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నేత అరెస్ట్

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్24(విజన్ ఆంధ్ర):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె లోకి వెళ్లిన నేపథ్యంలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడంతో నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ ఒంటి పై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. దీంతో మృతుడు శంకర్ గౌడ్‌కు నివాళి అర్పించడానికి, కుటుంబ సభ్యులను ఓదార్చడానికి బీఆర్ ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నర్సంపేట సమీపంలోని శంకర్ స్వగ్రామం ముత్తోజి పేట వెళ్ళడానికి బయలుదేరిన క్రమంలో పోలీసులు ఎక్కడిక్కడ అరెస్టులు చేశారు.



వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయం పలువురు పోలీసు అధికారులతో కలిసి ముత్తోజి పేటకు వెళ్లారు. ప్రభుత్వ ఆదేశాలతో ఎవరిని కూడా నర్షంపేట రాకుండా అరెస్టులు చేశారు. హనుమకొండ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

### బీఆర్ఎస్ నేతలను ఎక్కడికక్కడ అరెస్టు ..

హైదరాబాద్ నుంచి నర్సంపేటకు బయలుదేరిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, మలోతు కవిత ను జనగామ జిల్లా రఘునాథపల్లి టోల్ గేట్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారిని నర్సంపేటకు పంపించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేశారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను అరెస్టు చేశారు.

### నర్సంపేటలో ఉద్రిక్తత..

శంకర్ గౌడ్ మృత దేహాన్ని నర్సంపేట డిపోకి తీసుకురావడానికి అనుమతించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, డిపో కార్మికుల ఆందోళన చేయడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సుదర్శన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి ఉమ్మడి జిల్లా సరిహద్దు దాటి తీసుకెళ్లారు.

### ఉమ్మడి జిల్లాలో ఎమర్జెన్సీ వాతావరణం..

ఆర్టీసీ కార్మికుల సమ్మె, డ్రైవర్ అత్యహత్య ఘటనతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో ఉమ్మడి జిల్లాలోని 9 డిపోల వద్ద భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. హనుమకొండ బస్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున స్పెషల్ ఫోర్స్ ను పెట్టారు. డీసీపీ, ఇద్దరు ఏసీపీలు,ఐదుగురు ఇంస్పెక్టర్లు బందోబస్తు పర్యవేక్షణ చేస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులను బయకి వెళ్లకుండా పోలీసు అధికారులు అలర్ట్ చేశారు. బస్ స్టేషన్లు నిర్మానుష్యంగా మారాయి. ఉమ్మడి జిల్లా పోలీసు యాత్రాగం, 5 బెటాలియన్ బలగాల మొహరింపు తో ఉమ్మడి జిల్లాలో ఎమర్జెన్సీ వాతావరణం నెలకొంది.